భీమసింగి సుగర్ ఫాక్టరీని వెంటనే తెరిపించాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు

విశాలాంధ్ర-జామి: భీమసింగి చక్కెర కర్మాగారాన్ని వెంటనే తెరిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు డిమాండ్ చేశారు.సుగర్ ఫాక్టరీ దగ్గర సోమవారం అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎంతోమంది రైతులు, కార్మికులు ఫాక్టరీనే నమ్ముకుని వున్నారన్నారు. అయితే ఫాక్టరీ కి అవసరమైనంత చెరకు స్థానికంగా రైతులు ఉత్పత్తి చేయడం లేదనే నెపంతో ప్రభుత్వం ఫాక్టరీని పూర్తిగా మూసివేసేందుకు యత్నిస్తోందన్నారు. గత సీజన్ లో సంకిలి కర్మాగారానికి చెరకును పంపినప్పుడు రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. గిట్టుబాటు ధరలేనప్పటికీ ఎన్నో ఏళ్లుగా భీమసింగి సుగర్ ఫాక్టరీని నమ్ముకుని రైతులు చెరకును సాగుచేస్తున్నారన్నారు. ఫాక్టరీని మూసివేస్తే రైతులతో పాటు కార్మికులు కూడా రోడ్డున పడతారన్నారు. రైతాంగం కార్మికుల సమస్యలను పరిగణనలోకి తీసుకుని తక్షణమే సుగర్ ఫాక్టరీ తెరిపించాలని కామేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ ధర్నా లో లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సరగడ రమేష్ కుమార్,టిడిపి నేత,మాజి జెడ్పిటిసి బండారు పెదబాబు, సిపిఐ ఎస్ కోట నియోజక వర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు,జనసేన పార్టీ నాయకులు ఈశ్వరరావు, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో మంగళవారం విద్యారంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రబంద్ లో భాగంగా పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రవికుమార్, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ సంతులు పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొస్తామని జగన్మోహన్ రెడ్డి గారు చెప్పినప్పటికీ విద్యారంగాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయాని, ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని విరమించుకోవాని,.ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాని ,హాస్టల్ విద్యార్థులకు పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్ ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాని ,కార్పొరేట్ కళాశాలలో, పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికటాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకి మెగా డీఎస్సీ నిర్వహించాని ,ప్రభుత్వ సాంఘిక, సంక్షేమ, వెనుకబడిన హాస్టల్స్ మౌలిక వసతులు కల్పించాని కుక్ కమాటి వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాని డిమాండ్ చేశారు.

అసంతృప్తి వ్యక్తమైన వినతులపై ప్రత్యేక దృష్టి

అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర-విజయనగరం : జగనన్నకు చెబుదాంలో వచ్చిన వినతులు పరిష్కరించిన తీరుపై ఆయా అర్జీదారులు సంతృప్తి చెందనట్లయితే ఆయా వినతులను మళ్లీ పరిశీలించి సంతృప్తికర రీతిలో పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా అధికారులకు ఆదేశించారు. ఇప్పటివరకు వివిధ శాఖల పరిధిలో 96 వినతుల పరిష్కారంపై అర్జీదారుల నుంచి అసంతృప్తి వ్యక్తమైందని పేర్కొంటూ ఆయా వినతుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలపై శాఖల వారీగా కలెక్టర్ సమీక్షించారు. మినీ గోకులం బిల్లులకు సంబంధించి డ్వామా, పశుసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా సమస్యను పరిష్కరించాలని సూచించారు.

గ్రీవెన్సుకు 223 వినతులు

కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 223 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ. గణపతిరావు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణ, సుదర్శన దొర, పద్మలత తదితరులు వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. రెవిన్యూ శాఖకు సంబంధించి 142, గ్రామవార్డు సచివాలయాల శాఖకు 42, పంచాయతీరాజ్ విభాగానికి 17, గృహనిర్మాణానికి 09, డి.ఆర్.డి.ఏ.కు 05, మునిసిపల్ శాఖకు 04, విద్యుత్ శాఖకు 03, వైద్య ఆరోగ్యశాఖకు 01 వినతులు అందాయి.

అలమండ సంతలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

సిపిఐ నేత దేగల డిమాండ్

విశాలాంధ్ర-జామి : జిల్లాలో పేరొందిన అలమండ పశువుల సంతలో మౌలిక సదుపాయాలు లేక అటు పశువులు, ఇటు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు తెలిపారు. సోమవారం అలమండ సంతను పరిశీలించిన ఆయన అక్కడ జనసంచారం చేసేందుకు కూడా వీలు లేకపోవడంతో ఆశ్చర్య వ్యక్తం చేశారు. సంత మొత్తం బురదమయంగా ఉండడంతో పాటు నడిచేందుకు కూడా వీలు లేని పరిస్థితిలో ఉంది. ఒకవైపు సంతను నిషేధిస్తున్నట్లు అధికారులు తెలియజేస్తున్న మరోవైపు నిర్వాహకులు మాత్రం తమ సంతను ఎప్పటిలాగే కొనసాగిస్తున్నారని తెలిపారు. సంతలో కనీసం మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నందిగాం లో పశు విజ్ఞాన బడి

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో నందిగాం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమమును సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ వై.వెంకటరమణ రైతు భరోసా కేంద్రంలో పశు సంవర్ధక సహాయకుని ద్వారా అందుతున్న సేవలను గురించి పాడి రైతులను అడిగి తెలుసుకున్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణం పొందేందుకు రైతు భరోసా కేంద్రం లోని సహాయకుని ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సబ్సిడీ పై సంపూర్ణ మిశ్రమ దాణా సరఫరా కొరకు రైతు భరోసా కేంద్రం ను సంప్రదించాలన్నారు. అత్యవసర సమయాల్లో పశువుల వైద్యం కోసం 1962 పశు అంబులెన్స్ సేవలు ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం భోగాపురం, చాకివలస భరోసాకేంద్రాలను సందర్శించారు, తర్వాత భోగాపురం పశువైద్యశాలను సందర్శించి దస్త్రాలు పరిసీలించి సంపూర్ణ తనిఖీ నిర్వహించారు. ఆయనతో పాటు భోగాపురం ఏరియా పశువైద్య సహాయ సంచాలకులు డా.. మహాపాత్రో, ముంజేరు పశువైద్యాధికారి డాక్టర్ యు.రామరాజు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు చెప్పారు. నెల్లిమర్ల మండలం వల్లూరు సచివాలయ పరిధి వల్లూరు, బొడ్డపేట, పెదతరిమి గ్రామాలలో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబుతో కలిసి సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో లబ్ధిదారులు ఏమేరకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందారో వివరించారు. రాష్ట్రంలో పారదర్శకంగా పాలనసాగుతుందని చెప్పారు. అవినీతికి తోవలేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, సౌత్ సెంట్రల్ రైల్వే సలహాసభ్యులు అంబళ్ల శ్రీరాములు నాయుడు, మండల కన్వీనర్ చనమల్లు వెంకటరమణ, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటి బంద్ ను విజయవంతం చేయండి

నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు దెక్క

విశాలాంధ్ర-వేపాడ/లక్కవరపుకోట: రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు దెక్క ఈశ్వరరావు కోరారు.రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం టీఎన్ఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని లక్కవరపుకోటలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్వగృహంలో గల పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టిఎన్ ఎస్ఎఫ్ శృంగవరపుకోట నియోజకవర్గం అధ్యక్షులు దెక్క ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ బంద్ కు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలు సహకరించాలని,అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని,అలాగే పాఠశాల, కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి అమ్మఒడి,వసతి దీవెన,విద్యా దీవెన వర్తింపజేయాలన్నారు.అలాగే రాష్ట్రంలో ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు గుమ్మడి గణేశ్ ,గొర్రిపాటు సంజయ్ నాయుడు, కాకినాడ సాయికుమార్,జనరల్ సెక్రెటరీ భూమిరెడ్డి మోహన్ రాజు,ముమ్మలూరి సూర్యనారాయణ, వాసు,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సంతోష్ కృష్ణ,మణి,గోకాడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ లో ఆదివాసీ మహిళలపై అత్యాచారాలు అరికట్టాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మణిపూర్ లో ఆదివాసీ మహిళలు అత్యాచారాలు అరికట్టాలని సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ లో గత మూడు నెలలుగా విచ్చలవిడిగా దాడులు చేయడంతో పాటు మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నా కేంద్రంలో మోది ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని చెప్పారు. తక్షణమే అక్కడ ముఖ్యమంత్రిని బర్తఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నిందితులను అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో పతివాడ సూర్యనారాయణ, పొట్నూరు సూర్యనారాయణ, లెంక రామునాయుడు పాల్గొన్నారు. ...

పెదమేడపల్లి మోడల్ స్కూల్ హిందీ మాస్టర్ సస్పెండ్

విశాలాంధ్ర -మెంటాడ: మెంటాడ మండలం పెదమేడపల్లి గ్రామంలో గల మోడల్ స్కూల్ నందు హిందీ టీచర్ గా పనిచేస్తున్న వి. రామానంద సాగర్ ను జిల్లా విద్యాశాఖధికారి బి లింగేశ్వర రెడ్డి సస్పెండ్ చేసినట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి వేణుగోపాలం తెలిపారు. పాఠశాల విద్యార్థినీలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల1న బొబ్బిలి డిప్యూటీ డీఈవో పి. బ్రహ్మాజీ రావు పాఠశాల లో ఎంక్వయిరీ చేయగా విద్యార్థినులు ఫిర్యాదు నిజమేనని పై అధికారులకు నివేదిక సమర్పించడంతో క్రమశిక్షణ చర్యలలో భాగముగా ఆయనను సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. బొబ్బిలి డి ఈ వో బ్రహ్మాజీరావు విచారణ చేపట్టకు ముందే పాఠశాల విద్యార్థినీలు విజయనగరం డిప్యూటీ డిఈఓ మరియు డిఈఓ లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేసియున్నారనీ అందుకే ఆయనపై తక్షణ చర్యలు చేపట్టినట్లు ప్రిన్సిపల్ వేణుగోపాలం తెలిపారు.

SUIT SUMMON

మహారాజశ్రీ శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S..64/2023 IA 405/2023

గోగాడ కుమారి ... వాది
గోగాడ రామకృష్ణ ... ప్రతివాది

To
గోగాడ రామకృష్ణ
తండ్రి సన్యాసయ్య,
సంతగయిరమ్మపేట గ్రామం,
శృంగవరపుకోట మండలం,
విజయనగరం జిల్లా.

Hg 28/07/2023

దావా పరిహారం నిమిత్తం (ప్లేయింట్ కాపీ జతపరచడమైనది) మీ మీద పైన వివరించిన వ్యాజ్యము వాది తెప్పించినందు వల్ల సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్పగా అందువలన **2023** వ సంవత్సరం ఆగస్టు నెల **28**వ తారీఖున పగలు **10-30** గంటలకు స్వతహాగా లేక సరి అయిన భోగట్టా యివ్వబడిన వకీలు గారి ద్వారాగా లేక సరి అయిన ఏజంటు మూలముగా ఈ కోర్టులో హాజరయ్యేటట్లు యిందు వల్ల మీకు ఆజ్ఞాపించడమైనది. మీ ప్రతివాదమునకు ఆధారముగా వుద్దేశించి యుండే దస్తావేజులన్నింటినీ సీ యొక్క స్టేట్ మెంటుతో సహా ఆ రోజు హాజరుపర్చుటకు మీకు ఉత్తరువు చేయడమైనది. పైన చెప్పబడిన దినమందు మీరు హాజరు కాకుండా తప్పినయెడల మీ పరోక్షమందు పై వ్యాజ్యమును విమర్శన చేసి తీర్మానించుటకుగును మీరు తెలుసుకోవలసినది.

ఇట్లు
R.Satyanarayana, Advocate,
S. Kota,
సెల్ : **9959234766**

మణిపూర్ ఉన్మాద మృగాలను నడిరోడ్డు పై ఉరితీయాలి

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, ఎఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యంత క్రూరంగా అత్యాచారానికి పాల్పడిన మతోన్మాద మృగాలను కఠినాతి కఠినంగా ప్రజలందరూ చూస్తుండగా ఉరితీయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత పావని, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.నాగభూషణం లు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎస్.ఎఫ్.ఐ.డబ్ల్యూ), అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్‌లో మూతికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం మద్ది మాణిక్యం, బుగత పావని, ఎన్.నాగభూషణం లు మీడియాలో మాట్లాడుతూ మణిపూర్ లో కుకీ తెగకు చెందిన ఆదివాసీ మహిళలను పట్టపగలు అత్యంత దుర్మార్గంగా నగ్నంగా ఊరేగించే వీడియో 79 రోజుల తరువాత వెలుగులోకి రావడం అంటే అసలు వెలుగులోకి రానటువంటి ఘటనలు ఎన్ని జరిగి ఉంటాయో అని ఊహిస్తేనే గుండె తరుక్కుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ లో రెండు వర్గాల మధ్య ఆదిపత్యం కోసం ఉన్నతవర్గమైన మెయితి, దిగువ వర్గమైన కుకీ ఆదివాసీలకు గత 2 నెలల పైగా జరుగుతున్న మారణకాండలను మణిపూర్ రాష్ట్ర బిజెపి ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నట్లు దేశ ప్రజలకు తేటతెలమైందన్నారు. రోమ్ నగరం తగలబడిపోతుంటే చక్రవర్తి ఫిడేలు వాయించిన చందాన మణిపూర్ రాష్ట్రం తగలబడిపోతుంటే దేశ ప్రధాని మోడీ అస్సలు ఖాతరులేనట్టు విదేశాలు తిరిగి 2 నెలల తరువాత బయటకి వచ్చిన ఈ వీడియో వైరల్ కావడంతో బిజెపి పై దేశ మొత్తం వ్యతిరేక పవనాలు రావడంతో మోడీ నుండి కేవలం చర్యలు లేని ప్రకటన వచ్చింది. ఒక ఆదివాసీ

మహిళా రాష్ట్రపతి గా ఉన్న దేశంలో ఇంత జరుగుతున్నా కనీసం పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు. బిజెపిలో ఉన్న మహిళా ప్రజాప్రతినిధులు నోళ్ళు పెగలకపోవడం, హెూమ్ మినిస్టర్ చోద్యం చూడటం అంటే అసలు బిజెపి హయంలో ఆడబిడ్డలకు రక్షణ దొరకదు అని తేటతెల్లమైంది అని మండిపడ్డారు. ఇలాంటి బాధ్యతా రహితమైన పాలకులు ఉంటే ఎంత పోతే ఎంత కాబట్టి మీరంతా బాధ్యత వహించి మీ పదవులను ఒదులుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయస్థానం కలుగచేసుకుని ఉన్మాద మృగాలను ఇలాంటి ఘటనలు దేశంలో ఎక్కడా జరగకుండా భయం కలిగే విధంగా జనం మధ్య భయంకరంగా ఉరి తీయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ బిబి, జిల్లా అధ్యక్షులు బాయి రమణమ్మ, జిల్లా ఉపాధ్య క్షురాలు ఉంగరాల జయలక్ష్మి, గౌరీ, ఖాదర్ బిబి, ఎల్. శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -పార్వతీపురం టౌన్: మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం ప్రజానీకానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూరుస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా 28వ వార్డు చిన దేవర వీధిలో 10 లక్షల రూపాయలు మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ కాలువలు, రోడ్డు నిర్మాణం చేపట్టటం జరుగుతుందన్నారు.

చెముడు గ్రామపంచాయతీలో టిడిపి మహాశక్తి ప్రచారం

మాజీ ఎంపీపీ పెంట తిరుపతిరావు



విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో చెముడు గ్రామంలో పంచాయతీలో టిడిపి మహాశక్తి కార్యక్రమంలో ఈసారి టిడిపి గెలుపు ఖాయం.పాల్గొన్న మాజీ ఎంపీపీ ప్రతినిధి పెంట తిరుపతి రావు, హిమారక ప్రసాద రావు , మూడడ్ల బలరాం , అక్కెన రాము, కరణం రామినాయుడు కర్ణం అప్పారావు. గొర్ల కేశవరావు. బొంగు భాస్కర రావు మార్పు రామకృష్ణ . కార్యకర్తలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య నిర్మణాలు పరిశీలించిన గిరిజన శాఖ ముఖ్యకార్యదర్శి

విశాలాంధ్ర-కురుపాం: కురుపాంలో పన్నెండు కోట్ల రూపాయలతో జరుగుతున్న ఏకలవ్య పాఠశాల భవన నిర్మణాలు ను గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి కాంతీ లాల్ దండే సోమవారం సాయంత్రం ఐటిడిఎ పిఓ సి.విష్ణుచరణ్ తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా భవన నమూనా ,మౌలిక వసతులు ఏర్పాటు ,అదనపు సౌకర్యాలు కల్పించాలని గిరిజన సంక్షేమ ఈఎన్ సి ఎస్. శ్రీనివాస్ కు సూచించారు. ఏకలవ్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది కి సౌకర్యవంతంగా ఉండేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నాబార్డు నిధులు కోటీ తొంబై లక్షల తో అర్ధాంతరంగా నిలిచి పోయిన అదనపు తరగతి గదులు పరిశీలించి అందుకు గలకారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఎన్ సి సమాదానం ఇస్తూ ఇంజనీరింగ్ అదికారులు పూర్తి చేసిన పనులు కు సకాలంలో బిల్లు పెట్టడం లో నిర్లక్ష్యంగా ఉండటం వల్ల నిధులు విడుదల కాలేదని సమాదానం ఇచ్చారు. ప్రస్తుతం వినియోగం లో ఉన్న డైనింగ్ హాల్ పరిశీలించి డైనింగ్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అదికారులు కు ఆదేశించారు.కార్యక్రమంలో ఈఈ శాంతేశ్వరరావు ,డిడి శ్రీనివాస్,డిఈఈ సింహాచలం ,ఎటిడబ్ల్యుఓ చంద్రబాబు ,ఎఈ శ్యామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో 173.5 లీటర్ల ధ్వంసం

విశాలాంధ్ర-సీతంపేట: పోలీస్‌స్టేషన్ ఆవరణలో పాలకొండ డిఎస్పి జీవీ కృష్ణారావు సమక్షంలో 173.5 లిటర్ లు నాటుసారా ను ధ్వంసం చేయటం జరిగింది అని సబ్ ఇన్స్పెక్టర్ నీలకంటారావు తెలిపారు. ఈ నాటుసారాని ఇంతకుముందు 13 కేసులలో పట్టుకొని స్వాధీనం చేసుకోవడం జరిగిందని మన్యంలో ఎవరైనా నాటసార అక్రమంగా తయారుచేసిన అమ్మకాలు జరిపిన మత్తు పదార్థాలను అమ్మినట్లు తమ దృష్టికి వచ్చిన క్రిమినల్ కేసులు పెడతామని ఎస్సై తెలిపారు.

కౌలు రైతుకు ఎకరాకు రూ.10వేలు సాగు సహాయం అందించాలి

కలెక్టరేట్ స్పందన లో ఏపీ రైతు సంఘం వినతి

విశాలాంధ్ర-బెలగాం: రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం స్పందన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బూడితి అప్పలనాయుడు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తరహాలో మన రాష్ట్రంలో ప్రతి రైతుకు, కౌలు రైతుకు ఎకరానికి 10 వేల రూపాయలు సాగుసాయం అందించాలని, డా. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం (సి2ం50) మద్దతు ధరలు కల్పించి చట్టబద్ధత కల్పించాలని, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకుని అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఉపకరణాలను 90శాతం సబ్సిడీతో అందించాలని, వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలనే ఆలోచనను ఉపసంహరించుకుని ఉచిత విద్యుత్ ను కొనసాగించాలని, అన్ని పంటలకు సర్వే నెంబరు యూనిట్ గా పంటల భీమా వర్తింపచేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, పెరుగుతున్న పంటల ఖర్చులకనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి రుణాలివ్వాలని, రైతు, కౌలు రైతులు అన్ని రకాల పంట రుణాలను 2.లక్షల వరకు మాఫీ చేయాలని, కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తేవాలని, 50ఏళు పైబడిన రైతు, కౌలు రైతులకు ప్రతి నెలా 10 వేలు పింఛన్ అందించాలని, జంఝావతి, పెదంకలాం, సీతానగరం తదితర కాలువల్లో పూడికలు తీసి సాగునీరుకి ఆటంకాలను తొలగించి సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి నాయుడు, రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు భామిని మండల కార్యదర్శి కొత్తకోట బానోజీ రావు, తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ఓ లు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రత్యేక ఓటరు జాబితా పునశ్చరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 21 నుండి ఆగస్టు 21 వరకు బూత్ స్థాయి అధికారులతో జరుగుచున్న ఇంటింటికి ఓటరు ధృవీకరణ కార్యక్రమంలో నిర్లక్ష్యంగా పనిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టరు నిశాంత్ కుమార్ హెచ్చరించారు. జిల్లాలో అమలుజరుగుచున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం కలెక్టరు కార్యాలయం నుండి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష లో ప్రత్యేక ఓటరు జాబితా పునశ్చరణ, హౌసింగు, నరేగా, ప్రాధాన్యత భవనాలు నిర్మాణం, రీసర్వే, గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష తదితర పథకాలపై సమీక్ష నిర్వహించారు.

జగనన్నకు చెబుదాం అర్జీలకు సంతృప్తికర పరిష్కారం చూపాలి : కలెక్టర్ నిశాంత్‌కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో తమ సమస్యలను తెలియజేసే అర్జీదారులకు సంతృప్తిక పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సంయుక్త కలెక్టరు ఆర్.గోవిందరావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావుతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు యిచ్చిన అర్జీల పరిష్కారం నిమిత్తం సంబంధిత జిల్లా అధికారులతో నేరుగాను, మండల అధికారులతో వీడియో ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. సామాజిక, వ్యక్తిగత సమస్యలపై అర్జీలు అందజేసిన ప్రజలతో అధికారులు నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని, పరిష్కారం అర్జీదారు సంతృప్తిచెందే విధంగా ఉండాలని, సమస్యల పరిష్కారంలో నాణ్యత ఉండాలని తెలిపారు. ప్రజలు సామాజిక, వ్యక్తిగత సమస్యలపై 106 అర్జీలను అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి బి. జగన్నాధరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్. ఇంజనీరింగ్ అధికారి ప్రభాకరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, పౌర సరఫరాల జిల్లా మేనేజరు దేవుళ్ల నాయక్, జిల్లా సప్లయి అధికారి సూర్యారావు, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి. గయాజుద్దీన్, జిసిసి డివిజనల్ మేనేజర్ మహేంద్రవర్మ, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మణిపూర్ మారణ హోమాన్ని ఆపి..శాంతిని నెలకొల్పండి

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో సోమవారం ఆదివాసీ మహిళల్ని నగ్నంగా ఊరేగించి మానసికంగా శారీరకంగా హింసించిన ఘటన ఖండిస్తూ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను కఠినంగా శిక్షించాలి అని కోరుతూ ఆదివాసి సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించారు. మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు గద్దె దించాలని. మణిపూర్ లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు లౌకిక వాదులు కదలాలి. మణిపూర్ ఘర్షణలను నిరసిస్తూ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన సంఘం ఆఫీసు నుండి కాంప్లెక్స్ వరకు ర్యాలీ చేస్తూ నిరసన చేయడం జరిగింది. ఈ నిరసనకి పార్వతీపురం మన్యం జిల్లా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. లక్ష్మణరావు పాల్గొన్నారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గైడ్ ఎం తిరుపతి రావు, పార్వతిపురం మన్యం జిల్లా సీతంపేట మండలం ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి బి సాయి ,అధ్యక్షులు జె శ్రీరాములు, గిరిజన సంఘం సీనియర్ నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

భార్యపై వేడినీళ్లు పోసి గాయపర్చిన భర్త



విశాలాంధ్ర-బెలగాం: భార్యపై అనుమానం తో భర్త వేడి నీళ్ళు విసిరివేయడంతో గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి. ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మున్సిపాలిటీ పైడివీధికి చెందిన తాడంగి దమయంతి తన ఇంటి వద్ద టిఫిన్ కొట్టు పెట్టుకొని జీవిస్తుంది. పెళ్లయి 17 సంవత్సరాలయింది, ఇద్దరు పిల్లలు. భర్త తాడంగి ప్రసాద్ నాలుగు సంవత్సరాల నుండి ఆమెపై అనుమానం పెట్టుకొని ఎప్పుడు అసభ్యకరంగా తిడుతూ ఉంటాడు. తలగడతో ఊపిరి ఆడకుండా ముఖంపై వేసి చంపాలని చూశాడు, ఆమెకు మెలకువ రావడంతో వెళ్ళిపోయాడు. నాలుగు సంవత్సరాల నుండి ఒకే ఇంట్లో ఉంటూ మాట్లాడకుండా ఎవరి పని వాళ్ళు చేసుకుంటూ వున్నారు. సోమవారం ఉదయం టిఫిన్ కోసం ఒక అబ్బాయి వచ్చి టిఫిన్ పార్సిల్ చేయమని చెప్పగా టిఫిన్ లో చెట్నీని స్పూన్ తో బదులు గరిటతో చట్నీ వేయగా భర్త ప్రసాద్ చూసి స్పూన్ తో చెట్నీ వేయకుండా గరిటతో వేస్తావా అని అసభ్యకరంగా మాట్లాడి వేడి నీళ్ల ముఖంపై విసరడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ క్రమంలో ఆమెతోపాటు ప్రసాదుకు తన కూతురు తాడంగి పవిత్రకు కూడా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఆమె కన్నవారు వెంకట బైరిపురం గ్రామం నుండి వచ్చి పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకొని రాగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.

మణిపూర్ సంఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని వెంటనే రాజీనామా చేయాలి

విశాలాంధ్ర-పాలకొండ: దళిత గిరిజనులకు రక్షణ కల్పించలేని ప్రధాని వెంటనే రాజీనామా చేయాలని, భారత దేశంలో దళిత గిరిజన మహిళలకు రక్షణ కరువైందని మణిపూర్ లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగింపు చేయడం పట్ల దళిత గిరిజన సంఘాలు పార్వతీపురం మన్యం జిల్లా (ఉమ్మడి శ్రీకాకుళం) పాలకొండ డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు మణిపూర్ లో గిరిజన మహిళలకు జరిగిన అవమానం పట్ల పాలకొండ యాలం అంబేద్కర్ జంక్షన్లో కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలియజేశారు మణిపూర్ సంఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాని వెంటనే రాజీనామా చేయాలన్నారు కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫారం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు బత్తిని మోహన్, డివిజన్ అధ్యక్షులు గురుబిల్లి రవికుమార్, దళిత యువసేన నాయకులు తిర్లంగి ఉపేందర్, నల్లబారిక సురేష్, కస్పా వీధి దళిత యువసేన,పొట్నూరు రమేష్,వివిధ ఉద్యోగ సంఘ నాయకులు, దళిత మహిళ సంఘ నాయకురాలు ఎన్. జయభూషణమని, బోనెల సుజాత పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనలో నిందితులను శిక్షించాలి



విశాలాంధ్ర-బెలగాం: మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసి చంపిన వారిని వెంటనే శిక్షించాలని, మణిపూర్ రాష్ట్ర, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి హింసకు కారణం కాబట్టి వెంటనే మణిపూర్ సిఎం బీరెన్ సింగ్ ను బర్తరఫ్ చేయాలని, మోడీ మహిళలకు క్షమాపణ చెప్పాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు అధ్యక్షతన సోమవారం నిరసనగా ర్యాలీ నిర్వహించాయి. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి బెలగాం శివారుకు వెళ్లి తిరిగి అంబేద్కర్ విగ్రహం వద్దకు వచ్చి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిపిఎం, సిపిఐ ఎంఎల్, లిబరేషన్ న్యూ డెమోక్రసీ, పౌర సంక్షేమ సంఘం, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా మండల పట్టణ నాయకులు వి. ఇందిర, ఆర్. శ్రీదేవి పాల్గొన్నారు.

కోలగట్ల కృషితో నగరంలో సంపూర్ణ అభివృద్ధి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ముందెన్నడూ లేనివిధంగా నగరంలో సంపూర్ణ అభివృద్ధి సాగుతోందని.. స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి ప్రత్యేక కృషివల్లే ఇది సాధ్యమైందని నగర ఫ్లోర్ లీడర్ ఎస్వీవీ రాజేష్, కార్పొరేటర్ మారోజు శ్రీను అన్నారు. నగరంలోని నాలుగో డివిజన్ పరిధి విజయలక్ష్మి నగర్, మంగళవీధి కాలనీ ప్రాంతాల్లో సుమారు రూ.20 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు సోమవారం ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇక్కడ రహదారులు, కాలువల నిర్మాణంతో పాటు, పాదాలమ్మ ఆలయ ప్రాంగణంలో చదును పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. స్థానిక ప్రజల అవసరార్థం సామాజిక భవనాన్ని సైతం కోలగట్ల మంజూరు చేయించారని గుర్తు చేశారు. నేడు నగరంలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోందన్నారు. తాగునీటి సమస్య అన్నది ఎక్కడా లేకుండా ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నగరంలో కొనసాగుతున్న అభివృద్ధిని చూసి కార్పొరేటర్లుగా తాము చాలా ఆనందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయ సాధనలో భాగంగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమ ప్రాధాన్యంలో కోలగట్ల అమలు చేస్తున్నారని వివరించారు. పేద ప్రజల ఆకలిని తీర్చేలా నగరంలోని ఆరు ఫుడ్ బ్యాంకుల ద్వారా ప్రతిరోజు సుమారు వెయ్యి మందికి ఉచితంగా భోజనం పెడుతున్నారని గుర్తు చేశారు. త్వరలో రాత్రిపూట ఈ ఫుడ్ బ్యాంకుల ద్వారా పుల్కాలు పెట్టనున్నామని తెలిపారు. నాయకుడంటే ఇలా ఉండాలన్న దానికి నిలువెత్తు నిదర్శనం కోలగట్ల వీరభద్ర స్వామి అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లోనూ ప్రజలంతా మరలా ఆయనకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, జోనల్ ఇన్చార్జులు ముచ్చు శ్రీను యాదవ్, ముద్దాడ మధు, పలు విభాగాల సిబ్బంది, డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ఎజెండా

విశాలాంధ్ర-దత్తిరాజేరు: ప్రజల సంక్షేమమే ప్రభుత్వం ఎజెండా అని సోమ వారం పెదకాద గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో భాగం గా ఇంటింటికి వెళ్లి ప్రజల సంక్షేమమే ప్రభుత్వం ఎజెండా అని ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి మన రాష్ట్రంలోనే జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే అక్కడిక్కడే పరిష్కరించేదిశగా చర్యలు తీసుకుంటూ నేరుగా ప్రజలతో కలిసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఇంకా మెరుగైనపరిపాలన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ వేములి ముత్యాలనాయుడు జడ్పిటిసి రౌతు రాజేశ్వరి , వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, ఏఎంసీ వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ గురుమూర్తి, సర్పం చులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల సమస్యలు పరిష్కరించండి

టిడిపి నాయకులు భూదేవి

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఎ లో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో టిడిపి నాయకులు పడాల భూదేవి పలు గిరిజన సమస్యలను పిఓ కల్పనాకుమారి దృష్టికి తీసుకెళ్లారు. మర్రిపాడు రోడ్డు నుంచి రంగంవలస మీదుగా దుంపలపాడు వరకు గల రహదారి కోసం 7.85 కోట్ల రూపాయల నిధులు 2018 లోటిడిపి ప్రభుత్వ హాయంలో మంజూరు అయిన తర్వాత పనులు ప్రారంభించి ఎన్నికల కోడ్ కారణంగా నిలుపుదల చేసినపనులు ఇప్పటివరకు ప్రారంబించలేదని ఆ పనులు పునఃప్రారం భించాలని కోరారు. ముత్యాలు రహదారి అధ్వాన్నంగా ఉందని రోడ్డు మంజూరు చేసి రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. అదే విధంగా పెద రామ జంక్షన్ నుండి వంబరవెల్లి రహదారి పనులు ప్రారంభించీ ఇప్పటివరకు చేయకపోవడం వల్ల రహదారి లేక పైనున్న అయిదారు గ్రామాలు చెందిన గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలకు నాలుగు కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్న విధ్యార్థులు కు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. లేని భూములు ఉన్నట్లు చూపిస్తున్న సమస్యలు తొలగించి అర్హులైన గిరిజన వృద్ధులు కు పింఛన్లు పునరుద్ధరణ చేయాలని కోరారు.

పట్టణంలో బ్యాంకు చోరీకి యత్నం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలో గల సెంట్రల్ బ్యాంక్‌లో చోరీకి దుండగులు ప్రయత్నించిన సంఘటన వెలుగులోకి వచ్చింది.గ్యాస్ కట్టర్ సాయంతో కిటికీను తొలగించి లోపలకి దుండగులు చొరబడ్డారని బ్యాంక్ లాకర్ ను తొలగించేందుకు ప్రయత్నం చేయగా విఫలం అవ్వడంతో దుండగులు పరారి అవ్వడం జరిగిందని ఎలాంటి నగదు పోలేదని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ వెల్లడించారు.

బస్సు జాతాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గజపతినగరం: బస్సు జాతాను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు విలక్ష్మి కోరారు సోమవారం గజపతినగరం మండలంలోని బంగారమ్మ పేట గ్రామంలో హింస పై పోరుయాత్ర కరపత్రాలని విడుదల చేశారు ఈనెల 28 నుంచి ఆగస్టు 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర జరుగుతుందని ఈ జాత ఈ నెల 30వ తేదీన గజపతినగరంలో గల మెంటాడ్ రోడ్డు జంక్షన్ వద్దకు చేరుకుంటుందని అన్నారు నియోజకవర్గంలోని మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కాషాయాలతో చీడపీడల నివారణ

విశాలాంధ్ర-డెంకాడ: సోమవారం డెంకాడ మండలం అమకాం యూనిట్ చిట్టిగుంకలాం గ్రామం లోఎస్ పి ఎం షాపు వద్ద 100లీ" దశపర్ని కషాయం తయారు చేయడం జరిగింది ఎస్ హెచ్ జి మహిళల సమక్షంలో తయారు చేయటం జరిగింది పురుగుమందులు ఎరువులు వాడటం వలన మనం తినే ఆహారం కలుషితం అవుతుందని అటువంటి ఆహారం తినడం వలన ఆరోగ్యం పాడవుతుందని అలాగే మన ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో నవధాన్యాలు వేసి కషాయాలు వాడి పండించిన పంటలను తినడం వలన మన ఆరోగ్యం నేల ఆరోగ్యం బాగుంటుందని వివరించి తయారు చేయటం జరిగింది. అమ్మకం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అమ్మకం యూనిట్ ఇంచార్జ్ పిన్నింటి ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఎం.ఎల్.హెచ్.పిలు ప్రధాన కేంద్రాల్లో ఉండాలి

విశాలాంధ్ర-పాలకొండ: వై.ఎస్.ఆర్ హెల్త్ క్లినిక్ ఎం.ఎల్.హెచ్.పిలు స్థానికంగానే నివాసం ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు ఆదేశించారు. పాలకొండ మండలం కొండాపురం, వీరఘట్టం మండలం వండవ గ్రామాల్లో వై.ఎస్.ఆర్ హెల్త్ క్లినిక్ లను సోమవారం తనిఖీ చేశారు. ఎం.ఎల్.హెచ్.పిలు స్థానికంగానే నివాసం ఉండే విధంగా సంబంధిత వైద్య అధికారులు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. స్థానిక నివాసం లేకపోతే సంబంధిత వైద్య అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. హెల్త్ క్లినిక్ లకు సరఫరా చేసిన పరికరాలు, మందులు సక్రమంగా వినియోగించాలని ఆయన పేర్కొన్నారు. శాశ్వత భవనాలు అందుబాటులో లేని గ్రామాల్లో అద్దె భవనాలలో ఉండుటకు అవకాశం కల్పించామని ఆయన అన్నారు. రానున్న మూడు నెలలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ప్రభలే వ్యాధులు, తీసుకోవలసిన ముందుజాగ్రత్తలపై ప్రజలలో అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యంపట్ల శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో జ్వరాల సర్వే నిర్వహించి, జ్వరాలు ఉన్నవారికి మాత్రలు అందించాలని, వైద్య సేవలు పట్ల నమ్మకం పెంపొందించాలని హితవు పలికారు. గర్భిణీల సమాచారం విధిగా ఉండాలని, అందులో హైరిస్క్ గర్భిణీల వివరాలు స్పష్టంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సమయానుసారంగా వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ప్రసవ తేదీలను తెలియజేసి ముందుగానే ఆసుపత్రిలో చేర్పించాలని ఆయన పేర్కొన్నారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు, ఇతర మందులు అందించాలని, పౌష్టిక ఆహారం కిట్లు పొందుతున్నది లేనిది ఆరా తీయాలని ఆయన చెప్పారు.

స్వచ్ఛ సర్వేక్షణ్లో అద్భుతమైన ఫలితాలు సాధించాలి

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర,పార్వతీపురం: జిల్లాను స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అద్భుతమైన ఫలితాలు సాధించే విధంగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్ గోడ పత్రికను విడుదలచేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్, ప్రపంచంలోనే అతిపెద్ద పట్టణ పారిశుధ్య, పరిశుభ్రత సర్వే అనిఅన్నారు.పట్టణాలు, నగరాలమధ్య ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించడంలో, పౌరులకు వారి సేవలు మెరుగుపరచడానికి, పరిశుభ్రమైన నగరాలను రూపొందించడంలో ఇది కీలకమైనది అన్నారు.

బహిరంగ మలవిసర్జన వద్దు

మరుగుదొడ్డిలో కాకుండా బహిరంగ వాతావరణంలో మలవిసర్జన చేయడం మానుకోవాలని జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ పిలుపునిచ్చారు. బహిరంగ మలవిసర్జన అనేక వ్యాధులకు, అంటు రోగాలకు గురవుతారని ఆయన పేర్కొ న్నారు. బహిరంగ మలవిసర్జన రహితంపై ప్రజలకు అవగాహనా కల్పించాలని ఆయన తెలిపారు. ఘనవ్యర్థాలనిర్వహిణ, మలవ్యర్థాల నిర్వహణ, మలిన వ్యర్థాల నీటి నిర్వహణ, ప్రజలకు అవగహన, నైపుణ్యత పెంపు పై దృష్టి సారించి సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగు వేద్దామని, మన గ్రామాన్ని, జిల్లాను బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చుకుందామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా గ్రామ పంచాయతీ శాఖ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామ చంద్ర రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికై టిఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర-పాచిపెంట: ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న గిరిజన గురుకులాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే కు టీఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి భగవాన్ దాస్ పీ కోనవలస విశ్రాంతి భవనంలో సోమవారం కలిసి వినత పత్రం అందించారు . రాష్ట్రంలో ఉన్నగిరిజన గురుకులాలలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ టీచర్స్ కు జీతాలు పెంచాలనీ కాంట్రాక్ట్ బేసిక్ మార్చాలని కోరారు. నాన్ టీచర్స్ కు 2022 నుండి పిఆర్సి అమలు చేయాలని కోరారు గురుకులాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని క్వాలిటీ టీచర్లను, జూనియర్ లెక్చలర్లను నియమించాలని కోరారు అవుట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న టీచర్స్ కు జీతాలు పెంచాలని కోరారు.

జిల్లాలో పద్మశాలి కులస్తుల శ్రేయస్సుకై కృషి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విశాఖపట్నం లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో నగరానికి చెందిన సప్పా ప్రసాద్ ను రాష్ట్ర అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు. సురేశ్‌బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. పప్పు రాజారావు కమిటీ చైర్మన్. తెల్లపు వెంకటేశ్వరరావు అధ్వర్యం లో విజయనగరం యువజన విభాగం అధ్యక్షుడు గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సప్పా ప్రసాద్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ బాధ్యత ను సక్రమంగా నిర్వహించి జిల్లాలో ఉన్న పద్మశాలి కులస్తులు. కోసం కృషి చేస్తూ. జిల్లాలో ఉన్న అన్ని మండలాలు తిరిగి ఆయా మండలంలోని కులపెద్దల సహాయ సహకారాలు తీసుకు ని యువజన కమిటీలు వేసి పద్మశాలి కుల అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

మైనింగ్ చెక్‌పోస్టులతో ... గృహ నిర్మాణదారులకు అదనపుభారం..

రాయల్టీ పేరుతో అదనంగా యూనిట్ పీక్కకు రూ.1500లు వద్దన
చెక్‌పోస్ట్ కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిందే అంటున్న క్రషర్ యజమానులు
లబోదిబోమంటున్న గృహనిర్మాణదారులు
ప్రభుత్వ తీరును ఆక్షేపిస్తున్న ప్రజానికం

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్రంలో అధికార వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి దిశగా చేస్తున్నారని గొప్పలు చెప్పుకోవడంలో వారికి వారే సాటి. గత 2019 నాటి ఎన్నికల ముందుకి ప్రస్తుతం రాష్ట్రంలో పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో పాటు అనేక పన్నుల భారం అమాంతంగా పెరిగి పేద మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందానడంలో సందేహం లేదు. ఏ ప్రభుత్వమైనా రాష్ట్రంలో ఆర్థిక వనరులు సృష్టించడం అంటే పరిశ్రమలను ఏర్పాటు చేయడం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అలాగే పన్నుల విధానాలలో పేద మధ్యతరగతి కుటుంబాలకు మినహాయింపు కేటాయించి తద్వారా పేద ప్రజల సంక్షేమమును రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక అభివృద్ధి దిశగా నడిపించాలని ప్రజానికం కోరుతుంటారు. కానీ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక రకాలుగా పన్నుల భారం పెంచుతూ నిరుపేదలైన సామాన్య ప్రజల నెత్తిన భారం మోపి నట్టేట ముంచేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా మైనింగ్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి ఆదనపు భారం మోపి ప్రభుత్వమే పేదవాడి సొంత ఇంటి కలకు తూట్లు పొడుస్తున్నదని ప్రభుత్వ తీరును ఆక్షేపిస్తున్నారు.) మండలంలోని బొద్దాం, సోంపురం, వేపాడ, వావిలపాడులలో గత 20 రోజుల క్రితం నుంచి మైనింగ్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి రాయల్టీ పేరుతో ఆధనంగా గృహ నిర్మాణ లబ్ధిదారుల సామాన్య ప్రజల నుండి ఒక ట్రాక్టర్ పిక్కపై రూ.1500లకు పైగా రాతిక్రషర్ల యజమానులు రాయల్టీ వసూలు చేస్తుండడంతో లబ్ధిదారులు లోబో దిబోమంటున్నారు. గతంలో ఇదే ట్రాక్టర్ పిక్క రూ.2500లు క్రసర్ యజమానికి చెల్లించి, ట్రాక్టర్ రవాణాకు దూరంబట్టి రవాణా చార్జీ తీసుకునే వారిని ప్రస్తుతం చెక్పోస్టుల ఏర్పాటుతో రూ.5 వేలకు పైబడి చెల్లించాల్సి వస్తుందని రాయల్టీ పేరుతో సామాన్య ప్రజల నేత్తిన భారం మోపడం అన్యాయం కాదా అని పలువురు లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మైనింగ్ విధానం పై మార్పులు తీసుకొచ్చి ఆదనపు రాబడిని ఆశించడంతో ఇప్పటికే రాతి క్వారీల లీజు దారులపై 10 రెట్లకు పైగా పన్ను కట్టించుకుని లీజు ఇచ్చి రాతి క్వారీ డిజిదారులను ఇబ్బంది పెడుతున్నారని క్వారీ యజమానులు బహిరంగంగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే మైనింగ్ పై రాయల్టీ పన్ను వసూలు చేసుకునేందుకు రాఘవ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇండియా అనే సంస్థకు ప్రభుత్వం అప్పు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ముందుగా వారు రుసుము చెల్లించి రాతి క్వారీల ఉన్న ఏరియాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి అదనంగా రాయల్టీ బిల్లులను క్రాసర్ల యజమానులకు అప్పగించి బిల్లులు తో మైనింగ్ చేసిన పిక్క మెటీరియల్ రవాణా చేయిస్తున్నారు. బిల్లులు లేకుంటే అదనంగా విజిలెన్స్ అధికారులతో జరిమానా విదిస్తున్నారని చెబుతున్నారు. ఈ విధానం వలన రాక రోడ్డు కాంట్రాక్టర్లు బిల్డర్ లు కాస్త పరవా లేకపోయినా సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుందని ఈ విధానంపై సామాన్య ప్రజలు మండిపడుతున్నారు.ఎప్పటికైనా ప్రభుత్వ విధానం మార్పు చేసుకోకుంటే రానున్న ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బహిరంగంగా విమర్శలు గుప్పెస్తున్నారు.

సీఎం జగన్ తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ : ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని సింగరాయి సచివాలయ పరిధిలోని సింగరాయి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు సారధ్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకున్నారు. ఎవరికైనా అంతరజాల సమస్యతో సంక్షేమ పథకాలు అందనియెడల వెంటనే పరిష్కరించాలని సచివాల సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు,మండల యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు,జే.సి.ఎస్ మండల ఇంచార్జ్ భోజంకి శ్రీను,చిన గుడిపాల సర్పంచ్ భోజంకి రాము నాయుడు,అరిగి పాలెం ఎంపీటీసీ తొండవరపు వెంకటరమణ,జే.సి.ఎస్ కన్వీనర్ దుల్ల సన్యాసిరావు,నాయకులు బుర్ర శ్రీను,శానాపతి ఈశ్వరరావు,దుల్ల నాయుడు బాబు,దొరబాబు,బీల సతీష్,ఎర్రయ్య బాబు, మండలంలోని మిగతా వైసిపి నాయకులు,సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు,తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడాలి

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎన్నికల అధికారులు కాపాడాలని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కోరారు. శృంగవరపుకోట మండల కేంద్ర పరిధిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జులై 21 నుండి ఆగష్టు 21 వరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్ (బి.ఎల్.ఓ) ఇంటింటికి వెళ్లి ఓటరు సర్వేలో, వారితో పాటు ప్రతిపక్షపార్టీలు నియమించుకున్న బూత్ లెవెల్ ఏజెంట్లు (బి.ఎల్.ఎ) కూడా పాల్గొని ఆయా గ్రామాలలో ఉన్న బూత్ లు ప్రకారంగా చేయాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు ఆదేశాలు ఇచ్చాయని ఆమె తెలిపారు. కానీ గత మూడు రోజులుగా శృంగవరపుకోట నియోజకవర్గములో కొన్ని చోట్ల బూత్ లెవెల్ ఆఫీసరుగా (బి.ఎల్.ఓ) నియమించిన వారు తెలుగుదేశం పార్టీ తరుపున నియమించిన బూత్ లెవెల్ ఏజెంట్ల (బి.ఎల్.ఎ)తో వైసీపీ ప్రభుత్వం చేపట్టిన జగన్న సురక్ష కార్యక్రమాల్లో ఈ నెల 26, 27 తేదీల వరకూ పాల్గొంటామని చెబుతున్నారని, మా బూత్ లెవెల్ ఏజెంట్లు నా దృష్టికి తెచ్చారని ఆమె అన్నారు. స్థానిక చింతల దిమ్మ పి.ఎస్.నెం.22 లో ఓట్లు కొన్ని ఎం.ఆర్.ఓ ఆఫీస్ దగ్గర, మరొకొన్ని ఓట్లు ఆఫీషియల్ కాలనీలోని, ఇంకొన్ని ఓట్లు అయితే ట్రేసౌట్ కావడం లేదని, శ్రీనివాస కాలనీ ఒక పి.ఎస్.లో ఒకే ఇంటి నెంబరుతో 45-48 ఓట్లు ఉండటం, తెలుగుదేశం పార్టీ తరుపున నియమించిన బూత్ లెవెల్ ఏజెంట్స్ (బి.ఎల్.ఎ) లు గుర్తించారని ఆమె వెల్లడించారు. రాష్ట్ర పరిపాలన చేసిన ఏ పార్టీ అయినాసరే రాజ్యాంగం విరుద్ధంగా ప్రజావ్యతిరేక నియంత పోకడతో పాలన చేయరు. కానీ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ఓటమి భయంతో వైసీపీకి వ్యతిరేక ఓటర్ల జాబితాలను వాలంటీర్ వ్యవస్థతో (రాష్ట్ర వ్యాప్తంగా జీరో జీరో ఇంటి నెం.తో ఉన్న ఓట్లు మరియు ప్రతిపక్ష ఓట్లను) తొలగించదాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. కావున రాష్ట్రములో ఉన్న 175 నియోజకవర్గాల్లో శృంగవరపుకోట నియోజకవర్గంలో కూడా జీరో జీరో కూడిన ఓటర్లకు ఈ నెల రోజుల్లో వాటి స్థానంలో ఇంటి నెంబర్లను కేటాయించాలని ఆమె సూచించారు. శృంగవరపుకోట నియోజకవర్గ ప్రభుత్వ ఎలక్షన్ అధికారులు ప్రతీ పౌరుడికి రాజ్యాంగం ప్రకారం ఓటు హక్కును కలిపించి, శృంగవరపుకోట నియోజకవర్గములోని ఓటర్ల జాబితాను కాపాడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కాపుగంటి శ్రీనివాసు, వార్డు మెంబర్ సరిపల్లి రామకృష్ణ, యువత పెదగాడ రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు పెద్దపీట వేయడానికే మహాశక్తి ...

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మహిళలకు పెద్దపీట వేయడానికే టిడిపి మేనిఫెస్టోలో మహాశక్తి పథకాన్ని పొందిపరిచారని విజయనగరం పార్లమెంటరీ మహిళ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. నెల్లిమర్ల సోమవారం టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు ఆధ్వర్యంలో మహాశక్తి పథకంపై సోమవారం చర్చి నిర్వహించారు. ఈ సందర్భంగా వనజాక్షి మాట్లాడుతూ మహాశక్తి పథకం ద్వారా 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు పదిహేను వందలు వారి ఎకౌంట్లలో జమచేస్తారని చెప్పారు. తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ప్రతివిద్యార్థికి ఏడాదికి రూ.15వేలు జమచేయనున్నట్లు చెప్పారు. అలాగే ఏడాదికి మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నగరపంచాయతీ టిడిపి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, నాయకులు చిల్ల పద్మ, కింతాడ కళావతి, లెంక హైమావతి, చీకటి సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



విశాలాంధ్ర-బెలగాం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, పథకాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ డిమాండ్ చేస్తూ సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జెఏసి పార్వతీపురం మన్యం జిల్లా నాయకులు బివి రమణ, బి. ఈశ్వరరావు తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2014 జూన్ 2వ తేదీ నాటికి 5 సం.ల సర్వీసు పూర్తి చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులను మాత్రమే రెగ్యులరైజ్ చేస్తూ నిర్ణయించడం వలన అతి కొద్ది మంది మాత్రమే రెగ్యులరైజ్ అవుతారని, కావున 2022 డిసెంబర్ 31వ తేదీ నాటికి పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్స్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలు, విద్యుత్, ఆర్‌టిసి, టూరిజం, హౌసింగ్ వంటి 26 ప్రభుత్వరంగ సంస్థలు, మున్సిపల్, పంచాయితీ వంటి స్థానిక సంస్థలు, ప్రభుత్వ సొసైటీలు, సమగ్రశిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, ఉపాధిహామీ, వెలుగు తదితర ప్రభుత్వ పథకాలు, యూనివర్శిటీలు, టిటిడి వంటి ధార్మిక సంస్థలలో మూడు లక్షలకు పైగా ఉద్యోగులు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిన అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నారని, వీరే కాక పై శాఖలు, సంస్థలలో 3 దశాబ్దాల నుండి ఎన్ఎంఆర్, డైలీవేజ్, కంటింజెంట్, టైంస్కేల్ ఉద్యోగులు పని చేస్తున్నారని, వీరంతా ఏ నాటికైనా తాము రెగ్యులర్ అవుతామన్న ఆశతో అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారన్నారు. కావున గత ఎన్నికల సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదీనంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని లేనియెడల ఉద్యోగులను ఐక్యం చేసి రాష్ట్ర జెఏసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు ఈ రోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలు ఎదుట కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ డైలీ వేజ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు నిరసన చేపట్టారని తెలిపారు. డిశంబర్ 31, 2022 నాటికి పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగికి 3 లేదా 5 సంవత్సరాల సర్వీస్ పూర్తయిన వెంటనే రెగ్యులర్ చేసేలా నిర్దిష్ట ఉత్తర్వులివ్వాలని, 1993కు ముందు నుండి పని చేస్తున్న డైలీవేజ్, టైంస్కేల్, కంటింజెంట్ తదితర క్యాడర్ల ఉద్యోగులను రెగ్యులర్‌చేయాలని, పార్ట్‌టైం, గెస్ట్ వ్యవస్థను ఫుల్‌టైంగా మార్చాలని, సమాన పనికి సమాన వేతనం, అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు బి. ఈశ్వరరావు, నరసింహులు, ఎం. శాంతలక్ష్మి పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులను పరిశీలించిన గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతి లాల్ దండే

విశాలాంధ్ర-పాచిపెంట: పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో నిర్మాణంలో ఉన్న బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న ఆశ్రమ పాఠశాల భవనాలు నిర్మాణం పనులను సోమవారము గిరిజన సంక్షేమ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే పరిశీలించారు. నిర్మాణం చేపడుతున్న పనులు పరితగతి చేపట్టాలని గుత్తేదారునికి ఆయన ఆదేశించారు. పాఠశాల భవనాల నిర్మాణం కొరకు ఒక కోటి 75 లక్షలు రూపాయలు తో నిర్మాణం చేపట్టినప్పటికీ ఇప్పటివరకు 30 లక్షలు బిల్లులు చెల్లించారని మిగిలిన బిల్లులు చెల్లించలేదని గుత్తేదారు సంబంధిత అధికారుల వద్ద వాపోయారు. ఈ విషయమే సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు భవన నిర్మాణం బిల్లులు 80 లక్షల వరకు ఆన్లైన్లో ఉన్నాయని వారు గుత్తేదారులుకు బదులిచ్చారు. అదేవిధంగా మండలంలో గల గురువు నాయుడుపేట సమీపంలో గల ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణం పనులు ను కూడా గిరిజన సంక్షేమ ప్రధాన కాంతిలాల్ దండే పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈయన వెంట పార్వతీపురం ఐటిడిఏ పిఓ విష్ణు చరణ్ మరియు ఇన్ సి శ్రీనివాసరావు డి డి శ్రీనివాసరావు ఐటీడీఏ ఇంజనీరింగ్ ఈఏ ఈలు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో స్పందన

విశాలాంధ్ర- తెర్లాం: మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధి.కారి వారి ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ సమస్య పరిష్కారమే ధ్యేయం గా ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించ బడుతుందని నేటి కార్యక్రమంలో సుందరాడ గ్రామమునకు చెందిన మాజీ సర్పంచ్ అద్దంకి వెంకటరావు మరియు 16గురు మహిళలు జగనన్న లేఔట్ నందు నీటి సదుపాయం లేకపోవుట వలన కడుతున్న ఇళ్లకు నీళ్లు తడపడం కష్టంగా వుందని ఎలక్ట్రికల్ స్తంబాలు వేసి విద్యుత్ అందించాలని కోరారు. దీనికి ఎంపీడీఓ, సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ ఎలక్టికల్ వారికి మండ లంలో వున్న ఎలక్టికల్ సమస్యలు మరియు మండలం మొత్తంలో జగనన్న లేఔట్లలో తక్షణమే విద్యుత్ కల్పించాలని చరవాణి ద్వారా కోరగా ఎస్.ఈ. సానుకూలంగా స్పందించడం జరిగింది. మరియు రాజీపేట గ్రామమునకు చెందిన రేట్ల సత్తమ్మ తన భర్త రేట్ల పెద్ద తవుడు 09.08.2021 నాడు పొలంలో పాముకాటుకు గురై చని పోయారని 3సంవత్సరాలు గడిచిందని భీమా 5లక్షలు రావలసి యున్నా కేవలం ఒక లక్ష మాత్రమే వచ్చాయని తగిన సమస్యను పరిష్కారం చూపాలని కోరడంతో ఎంపీడీఓ భీమా కాల్ సెంటర్ వారితో మాట్లాడి పరిష్కారం చూపాలని కోరారు.

పూర్తి చేసిన గృహాలకు విద్యుత్, నీటి సరఫరాలు ఏర్పాటు చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉన్న గృహాలకు విద్యుత్, నీటి సరఫరాలను వెంటనే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లాలో ఇంతవరకు పూర్తయిన గృహాలకు 75 శాతం వరకూ విద్యుత్, నీటి సరఫరాలను అందించారని, మిగిలిన గృహాలకు వారం లోగా ఏర్పాటు చేయాలన్నారు. ఏర్పాటు చేసిన తర్వాత ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అప్లోడ్ చేయాలన్నారు. ఎం.పి.డి.ఓ లు, తహసీల్దార్లు, ఎం.ఈ.ఓ లు, ఇంజనీరింగ్, మండల ప్రత్యేకాధికారులతో సోమవారం వీడియో కాన్ఫెరెన్సు నిర్వహించారు. హౌసింగ్, జగనన్న సురక్ష, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో, గడప గడపకు, జగనన్నను చెపుదాం వినతుల అసంతృప్తి , సంక్రమిత వ్యాధులు , ప్రయారిటీ భవన నిర్మాణాలు, సుస్థిర అభివృద్ధి సూచీల పై మండల వారీగా సమీక్షించారు. జగనన్న కాలనీ లలో 25 గృహాలకు పై బడి ఉన్న కాలనీల వద్ద స్వాగత ద్వారాలను నిర్మించాలని, అందుకోసం ప్రతిపాదనలు పంపాలని, కలెక్టరేట్ నుండి అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే వారం వారం స్టేజి మార్పులు జరగాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం లో మంజూరు చేసిన పనులన్నీ ఆన్లైన్ లో అప్లోడ్ కావాలన్నారు. ప్రారంభం కాని పనులు వెంటనే ప్రారంభం కావాలని, ప్రోగ్రెస్ లో ఉన్నవి పూర్తి అయ్యే దశ కు చేరాలని అన్నారు. పూర్తయిన పనులకు బిల్లులను అప్లోడ్ చేయాలని, వారం లోగా సిపిఓ కు పంపించాలని తెలిపారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న ప్రయారిటీ భవనాల నిర్మాణాలు స్టేజ్ లు వేగంగా మారాలని ఆదేశించారు. 15 రోజుల క్రితం నుండి నేటి వరకు జరిగిన ప్రోగ్రెస్ పై ఆరా తీశారు. పురోగతి కనపడని వారికి ఛార్జ్ మెమో లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తి చేసిన భవనాలను వెంటనే హాండ్ ఓవర్ చేయాలని అన్నారు. సెప్టెంబర్ 15 లోగా నిర్మాణాలన్నీ పూర్తి చేయాలని లన్నారు. జగనన్న సురక్ష లో 11 రకాల సేవలను ఉ చి తం గా అందించాలని అన్నారు. ఇతర సేవలకు దరఖాస్తులు వచ్చినా కూడా స్వీకరించి పరిష్కరించాలని, తిరస్కరించ కూడదని అన్నారు. జారీ అయిన ధ్రువ పత్రాలను వెంటనే అందజేయాలని, అన్నారు. కాంప్ నిర్వహణ లో సమయపాలన పాటించాలన్నారు. జగనన్నను చెపుదాం వినతులు సంతృప్తి శాతం పెరగాలన్నారు. వినతులు పై తీసుకుంటున్న చర్యలను అర్జీ దారులకు వివరించాలన్నారు. వర్షాకాలం మొదలు అయినందున సంక్రమిత వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని , గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని సూచించారు. ప్రజల్లో డ్రై డే పై అవగాహన కలిగించాలన్నారు. నెర్తీ నిల్వలు లేకుండా చూడాలని, డెంగీ, మలేరియా వ్యాధుల పై ముందస్తు ప్రణాళిక ఉండాలన్నారు. ఫీవర్ సర్వే ఖచితంగా జరగాలన్నారు. పి హెచ్ సి ల్లో అత్యవసర మందులన్నీ అందుబాటులో ఉంచాలన్నారు. సుస్థిర అభివృద్ధి సూచీలలో మెరుగు పడాలని తెలిపోయారు. గర్భిణీలలో రక్త హీనత లేకుండా చూడాలన్నారు. కౌమార బాలికలలో రక్త హీనత రాకుండా ఐరన్ ఫోలిక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. ప్రతి 3 నెలలకు బాలికలకు హెచ్ బి పరీక్షలు నిర్వహించాలన్నారు. అంగన్వాడీలలో పిల్లలంతా తినేలా పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. విద్యా శాఖ లో డ్రాప్ ఔట్ల గుర్తింపు, బడిలో విద్యార్థుల నమోదు, ఆరోగ్యం, పై దృష్టి పెట్టలన్నారు. ఈ సమావేశంలో. డి.ఆర్.ఓ గణపతి రావు, సిపిఓ బాలాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర

ఈ ప్రభుత్వంలో పేదలకు అందుబాటులో విద్య, వైద్యం

ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఈ ప్రభు త్వంలో పేద ప్రజలకు అందుబాటులో విద్య, వైద్యం అందివ్వాలని, మంచి ఇల్లు ఉండాలన్న దానిపైనే దృష్టి పెట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారు. ముఖ్యమంత్రి గొప్ప దార్శనికుడు అని విశాఖ ఎం.పి ఎంవీవీ సత్యన్నారాయణ అన్నారు. సోమవారం ఎస్.కోటలోని ప్రభుత్వా సుపత్రిలో మొదటి అంతస్థులో రక్తనిల్వ కేంద్రం, నవజాత శిశుసంరక్షణా కేంద్రం నూతన భవనాల ప్రారంభోత్స వానికి ఎంపీ సత్యనారాయణ, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. నూతన భవనాల ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎం.పి మాట్లాడుతూ నాడు-నేడు పథకంలో ప్రభుత్వ ఆసుపత్రులను సమగ్రంగా అభివృద్ధి చేసిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి దక్కుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులు నేడు కార్పొరేట్ స్థాయికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారని గుర్తు చేశారు. ఎస్.కోట ఆసుపత్రిని చూసి ఆనందం కల్గిందని, ఆసుపత్రికి కావాల్సిన మరిన్ని మెరుగైన సదుపాయాలు అన్నింటికి ఎం.పి ల్యాడ్స్ నిధులు మంజూరు చేస్తానంటూ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా విద్య, వైద్య రంగాల అభివృద్ధికోసం జగన్ సర్కారు పని చేస్తోందన్నారు. ఏరియా ఆసుపత్రులను 100 పడకల ఆసుపత్రులుగా మార్చారన్నారు. గత.ప్రభుత్వం విద్య, వైద్యాన్ని వ్యాపారంగా మార్చేసిన తరుణంలో రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను కాపాడాలనే కృతనిశ్చయంతో ఆయా రంగాల అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేసిన జగన్ తరహా ముఖ్యమంత్రి దేశంలో మరొకరు లేరు.. రారు అని స్పష్టం చేశారు. ఎస్.కోట ఆసుపత్రి కరోనా సమయంలో అందించిన సేవలను కొని యాడారు. రూ.12.60కోట్లతో కొత్త ఆసుపత్రి అభివృద్ధితో పాటూ పూర్తిగా వైద్యుల్ని, సిబ్బందిని నియమించిన ముఖ్య మంత్రి జగనన్నకు ధన్యవాదాలు చెప్పారు. ఆసుపత్రిలో బ్లాక్ ప్రారంభానికి విచ్చేసిన ఎం.పికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఎస్.కోట నెం.1 ఆసుపత్రిగా రికార్డులు సృష్టించేలా వైద్యులు, సిబ్బంది పని చేయాలని కోరారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ఎస్.కోట సిహెచ్సి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చెందటం ఆనందంగా ఉందని, డిశంబర్ నాటికి పూర్తిస్థాయిలో ఆసుపత్రి భవనాలు సిద్ధం అవుతాయంటున్న అధికారులు హామీలను పూర్తి చేయాలన్నారు. అరుకు, అనంతగిరి మండలాల గిరిజనానికి ఎస్ .కోట ఆసుపత్రి చాలా అవసరం అన్నారు. ఇక్కడి పేషెంట్లను నేరుగా విశాఖ రిఫర్ చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఇప్పటికే పలు అవార్డులు దక్కించుకున్న ఎస్.కోట ఆసుపత్రి మరింతగా అభివృద్ధి చేసేందుకు ఎం.పి. ఎమ్మెల్యేలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం, ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ఐ. సుధారాజు, వి.వెంకటరమణ, ఎస్.కోట సర్పంచ్ డి.సంతోషికుమారి, ఎమ్పీటీసీ ఆర్. ధారగిరి, వార్డు సభ్యుడు పి.సంతోష్, డిసిహెచ్ డాక్టర్ బి. గౌరీశంకరరావు, ఎ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి ఇంజనీర్ వి. చిట్టిబాబు, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎ.నీల, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 8 గంటల నిరసన దీక్షలు

విశాలాంధ్ర - బెలగాం : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని, పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం పార్వతీపురం స్థానిక బెలగాం చర్చి కూడలి సమీపంలో విద్యార్థులు దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తోట రమేష్ ప్రారంభించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, శ్రామిక మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. ఇందిరా ఈ దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె. రాజు, సిహెచ్.సింహాచలం అధ్యక్షతన జరిగిన ఈ దీక్షలలో వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయట్లేదని, కనీసం చదువుకోవడానికి పాఠ్య పుస్తకాలు ఇవ్వడం లేదని, పాఠాన్ని చెప్పడానికి టీచర్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని విమర్శించారు. పుస్తకాలు ఇవ్వాలి మధ్యాహ్నం భోజనం పెట్టాలని అడిగితే అమ్మఒడి ఇస్తున్నాం కదా అని విద్యాశాఖ మంత్రి సమాధానం చెప్పడం సరైనది కాదని ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వాపోయారు. పథకాలకి పాఠ్యపుస్తకాలకు ముడిపెట్టడం సరైన చర్య కాదని అన్నారు. పుస్తకాలు లేకుండా పాఠాలు ఎలా కొనసాగుతాయని విద్యార్థులు ఎలా పాస్ అవుతారని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ సమస్యపై భారత విద్యార్థి ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డుని కలవడానికి వెళ్తే వారిని కనీసం కలిసే అవకాశం ఇవ్వకుండా నిర్ధాక్షిణంగా రోడ్లపై అరెస్ట్ చేయడం సిగ్గుమాలిన చర్యని విమర్శించారు. సమస్యలు పరిష్కారం చేయమని విద్యార్థులు, విద్యార్థి నాయకులు పోరాటాలు చేస్తుంటే అవేవో గొంతెమ్మ కోరికల్లాగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా ప్రశ్నించే నాయకుల్ని, ప్రశ్నించే విద్యార్థుల్ని బెదిరించటం ఎంతవరకు సమంజమని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అదే సందర్భంలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు, నాన్ టీచింగ్ స్టాఫ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, దానికి ఎనిమిది గంటలు నిరసన దీక్షలే ప్రారంభ సూచికని, సమస్యలు పరిష్కారం కానీ యెడల జరిగే ఉద్యమాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంధని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షలో జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ వాసవి కళింగ వైశ్య సంఘం కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - బొబ్బిలి : శ్రీ వాసవి కళింగ వైశ్య సంఘం,బొబ్బిలి కమిటీ ఎన్నికలు నిర్వహించారు. 1వ అధ్యక్షుడుగా గెంబలి హరి రామ శంకర రావు .2 వ అధ్యక్షుడిగా గెంబలి శ్రీనివాస రావు . వైస్ ప్రెసిడెంట్గా నారంశెట్టి శ్రీనివాస గుప్తా(మున్న). సెక్రెటరీగా వారణాసి రామ గణేష్ . జాయింట్ సెక్రటరీగా కెంగువ శ్రీనివాస రావు. ట్రెజరర్గా గుడ్ల సూర్యనారాయణ గుప్తా గారు. గౌరవ అధ్యక్షులుగా సుంకరి సాయి రమేష్ , బోగి రత్న మాణిక్యాల రావు, తంగుడు గురునాథ్ రావు నియమితులయ్యారు.

శ్రీ చైతన్య పాఠశాలలో హరిత భారత్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలో కామాక్షి నగర వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో సోమవారం స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా హరిత్ భారత్ నిర్వహించారు దీనికి విశిష్ట అతిథిగా పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాసరావు, గౌరవ అతిథిగా పాఠశాల కోఆర్డినేటర్ అప్పారావు హాజరయ్యారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మీ ఇంటి ఆవరణలో గాని, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కలను ఎక్కువగా నాటడం వలన పర్యావరణాన్ని కాపాడుకోగలమన్నారు.

త్వరితగతిన స్పందన సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - గజపతినగరం : స్పందనలో వచ్చిన ప్రజా సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని గజపతినగరం ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ అధికారులకు సూచించారు సోమవారం గజపతినగరం మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు కొత్త బగ్గం గ్రామానికి చెందిన ఒకరు బియ్యం కార్డు కావాలని ఎంపీడీవో కిషోర్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం ద్వారా వస్తున్న సమస్యలను త్వరగా పరిష్కరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - (తెర్లాం): బాడంగి : జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో బదిలీపై వెళ్లిన హెచ్ఎం మరియు పాఠశాల సిబ్బందికి ఘన సన్మానం చేశారు.గతంలో హెచ్ఎం గా పనిచేసి జిన్నాం హెచ్ఎం బదిలీ ఐన సిద్ధాంతం త్రినాథరావుకు,బాడంగిలో బయాలజీ ఉపాధ్యాయునిగా పని చేసి తెర్లాం హెచ్ఎంగా పదోన్నతి పొందిన ఎస్ఎస్ఎం రమేష్ మరియు, బదిలీ పొందిన పిఏజిఏస్ పట్నాయక్,ఎల్ భాస్కరరావు, ఎం.శ్రీదేవి, ఎ.చిన్నారావు, కె.సింహాచలం, ఎం.ముత్యాలు, కె.సాయి సతీష్, నాన్ టీచింగ్ సిబ్బంది కస్తూరి,లక్ష్మి లకు వీడ్కోలు బదిలీలో పాఠశాలకు కొత్తగా వచ్చిన హెచ్ఎం డి.సత్య నారాయణ, ఇతర ఉపాధ్యాయులు టి.లక్ష్మి, యు.రామారావు, ఎస్.రామారావు, గోవిందరావు, సత్యన్నారాయణ, శ్రీనివాసరావు, మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ఉష,అప్పల నాయుడు, కుసుమలకు ఆహ్వానంపలుకుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక లైబ్రేరియన్ దుర్గాప్రసాద్, రవి టీచస్ సన్మానించారు. బదిలీ ఉపాధ్యాయులు పాఠశాలకు విద్యాభివృద్ధికి చేసిన సేవలు కొనియాడారు.

బిఎల్వోలు విధులు సక్రంగా నిర్వర్తించాలి

విశాలాంధ్ర - బొబ్బిలి : ఓటరు జాబితాలో వ్యక్తుల వివరాలు సంబంధిత బిఎల్వోలు పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేయాలని అర్హులైన 18 సంవత్సరాల పైబడిన యువతీ యువకులకు కొత్తగా ఓటర్లుగా నమోదు చేయాలని తాసిల్దార్ డోల రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం మండలం గున్నతోటవలస గ్రామంలో ఓటర్ జాబితాను , బిఎల్ఓల పని తీరును పరిశీలన చేశారు.

నేడు నియోజకవర్గ స్థాయి సమావేశం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నేడు సాలూరు, పార్వతీపురం నియోజకవర్గ స్థాయి సమావేశాలు జరగనున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు తెలిపారు. 25వ తేదీ ఉదయం 10 గంటలకు పార్వతీపురంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాలూరు నియోజక వర్గ స్థాయి సమావేశం, మధ్యాహ్నం 2 గంటలకు పార్వతీపురం నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి మరియు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు అవుతారని ఆయన పేర్కొన్నారు. కురుపాం నియోజకవర్గ స్థాయి సమావేశం ఆగస్టు 1వ తేదీన, పాలకొండ నియోజకవర్గ స్థాయి సమావేశం ఆగస్టు 8వ తేదీన ప్రతిపాదించడం జరిగిందని ఆయన వివరించారు.

నేడు జిల్లాకు ఇన్ ఛార్జ్ మంత్రి అమర్నాథ్ రాక

ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నేడు జిల్లాకుజిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ మంగళ వారం వస్తున్నట్లు ఎమ్మెల్యే అల జంగి జోగారావు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే పార్వతీపురం, సాలూరు నియోజకవర్గ స్థాయి సమావేశాలలో మంత్రి పాల్గొంటారని ఆయన చెప్పారు. మంగళ వారం ఉదయం 10 గంటలకు సాలూరు నియోజక వర్గ స్థాయి సమావేశం, మధ్యాహ్నం 2 గంటలకు పార్వతీపురం నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయనకు స్వాగతం పలికేందుకు వైసిపి నాయకులు కార్యకర్తలు కలసి ఉదయం 10 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయానికి రావాలని సూచించారు.

దివ్యాంగులకు స్వచ్ఛంద సంస్థలు చేయూతనందించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : దివ్యాంగులకు స్వచ్ఛంద సంస్థలు చేయూత నందించాలని రోటరీ సెంట్రల్ క్లబ్ అధ్యక్షుడు వి.వి.రాజేష్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కంటోన్మెంట్ సాలిపేట లో ఉన్న సారధి వెల్ఫేర్ అసోసియేషన్ వికలాంగ కేంద్రంలో ఉన్న 30 మంది అంధ మహిళా డిగ్రీ విద్యార్థినుల కు రోటరీ సెంట్రల్ క్లబ్ ఆధ్వర్యంలో దుస్తులు అందజేశారు. 25 వేల రూపాయలు నగదు అందజేశారు. కిరణ సామాగ్రి కోసం ప్రతినెల పదివేల రూపాయలు అందజేస్తామన్నారు. మూగ విద్యార్థిని రాజేశ్వరి పుట్టినరోజు వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేష్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా ఈ ఏడాది నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో వికలాంగులకు వీటిని అందజే సేమన్నారు. ఏడాది పొడవునా సామాజిక సేవా, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు డాక్టర్ సునీత, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి , గ్రంధి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ సునీత దివ్యంగ విద్యార్థినిలకు శానిటరీ నేప్కిన్లను అందజేశారు.

ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి

విశాలాంధ్ర - వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడు పేటలో గల ఆదర్శ పాఠశాలలో సోమవారం సామాజిక ఉద్యమ కారుడు గుర్రం జాషువా వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ముందుగా గుర్రం జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వర రావు మాట్లాడుతూ గుర్రం జాషువా సామాజిక ఉద్యమాల్లో పాల్గొని అనేక సేవలు అందించారన్నారు. అలాగే గుర్రం జాషువా సత్య హరిచంద్ర నాటక ఘట్టంలో రాసిన కొన్ని పద్యాలను కళాత్మకంగా చదివి వినిపించారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని సామాజిక కవిగా పేరుగాంచారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడే చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - మెరకముడిదాం : గ్రామాల్లో పారిశుద్ధ్యము మెరుగు పరిచేందుకు ప్రతి ఒక్క గ్రామ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ఎం.రత్నం సూచించారు. సోమవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శిలు డిజిటల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.రత్నం మాట్లాడుతూ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఉపయోగించాలని అన్నారు. ఓ టి ఎస్ మొత్తం పెండింగ్ ఉంటే తక్షణమే వసూలు చేయాలి అన్నారు. వారానికి ఒకసారి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు డ్రైడే ను తప్పనిసరిగా జరపాలని తెలిపారు. సచివాలయం సిబ్బందికి సంబంధించిన రెండు పూటలు హాజరు మండల పరిషత్ కార్యాలయం తప్పనిసరిగా కార్యదర్శులు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఏఈ హరికృష్ణ, హౌసింగ్ ఏఈ వెంకటరమణ ఈఓపిఆర్డి వాసుదేవరావు, కార్యదర్శులు ఇంజనీరింగ్ డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఓటర్లు చేర్పులపై విచారణ చేయండి

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం పురపాలక సంఘంలో ఆరు, ఏడు వార్డులలో ఓట్ల చేర్పులపై వాటర్ వెరిఫికేషన్ జరపగా 7వవార్డు ఓటరులను 6వ వార్డులోను డోర్ నెం- 248,249, 252లలో ఆ ఇంటి ఓటర్లు కాకుండా బయట వ్యక్తులను చేర్పించారని టీడీపి నియోజక వర్గం ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావుకు పిర్యాదు చేశారు.సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మానాపురం వెంకటరమణ, టీఎన్ఎస్ ఎఫ్ సభ్యులు కల్కి శ్రీనులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమాలు భేష్

విశాలాంధ్ర - భోగాపురం : నందిగాం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమాల నిర్వహణ చాలా బాగుందని కేంద్ర స్వచ్ఛభారత్ మిషన్ ఐఇసి కన్సల్టెంట్ సాక్షి శ్రీవాత్సవ అన్నారు. సోమవారం నందిగాం గ్రామంలో పర్యటనలో భాగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి గ్రామంలో సేకరించిన తడి చెత్త, పొడి చెత్తను ఉపయోగించి వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన బోర్డులను, నినాదాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ గరే మురళీమోహన్ పచ్చదనంతో నిండిన పంచాయతీ కార్యాలయాన్ని, అమృత్సరోవర్ చెరువును ఆమెకు చూపించారు. కేంద్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో గ్రామంలో స్వచ్ఛత, మౌలిక వసతుల కల్పన, సుందరీకరణ నందిగాంలో ఉన్నాయని, సర్పంచ్ మురళీమోహన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, ఆర్ డబ్ల్యు ఎస్ ఇ ఉమా శంకర్, డిఇఇ కోటేశ్వరరావు, ఎంపీడీవో అప్పల నాయుడు, ఇఓపిఆర్డి సురేష్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ కుమార్, స్వచ్ఛభారత్ కన్సల్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర సర్వీసులు పునరుద్ధరణ

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పార్వతీపురం ఆర్టీసి డిపో నుండి నడపబడుతున్న జెకె పూర్, నారాయణపట్నం అంతర్రాష్ట్ర సర్వీసుల బస్సులకి, ఒరిస్సా రాష్ట్రం లోనికి ప్రవేశించడానికి కావలసిన పెర్మిట్ పర్మిట్లు వచ్చినందున పై రెండు సర్వీసులను పునరుద్ధరించడం జరిగినదని డిపో మేనేజర్ ఈఎస్కె దుర్గ తెలిపారు. జెకె పూర్ సర్వీసు పాత టైమింగ్స్ ప్రకారం నడపబడుతున్నదని నారాయణపట్నంసర్వీసుకి మాత్రం అదనంగా ఒక ట్రిప్ పెంచడం జరిగిందన్నారు. ఈ సర్వీసులు పార్వతీపురంలో బయలుదేరు సమయం ఉదయం 5.30, నారాయణ పట్నంలో బయలుదేరు సమయం ఉదయం 7.15, పార్వతీపురంలో బయలుదేరు సమయం ఉదయం 9.00 నారాయణపట్నంలో బయలుదేరు సమయం ఉదయం 10.45 పార్వతీపురం లో బయలుదేరు సమయం ఉదయం 1.00 నారాయణపట్నంలో బయలుదేరు సమయం మధ్యాహ్నం 2.45, పార్వతీపురం లో బయలుదేరు సమయం సాయంత్రం 4.30, నారాయణపట్నంలో బయలుదేరు సమయం సాయంత్రం 6.15 అని అన్నారు.కావున ప్రయాణికులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టిన 'ఈవినింగ్ వాకర్స్ క్లబ్'

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఈవెనింగ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఉడా కాలనీ, ఫేస్ 3,మున్సిపల్ పార్కు నడక మైదానంలో స్వచ్ భారత్ కార్య క్రమాన్ని క్లబ్ అధ్యక్షుడు జె.అప్పాలసూరి చేపట్టారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ -102 క్యాబినెట్ కార్యదర్శి త్యాడ చిరంజీవి రావు, రీజనల్ కౌన్సిలర్ కె.ఎర్నాయుడు మాట్లాడుతూ స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పార్క్ నడక మైదానంలో శ్రమదానం కార్యక్రమాన్ని చేపట్టామని, పార్క్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని ఏరివేసి, చీపుర్లతో మైదానాన్ని క్లబ్ సభ్యులంతా శుభ్రపరిచామని, మన పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకొని, ప్రజలంతా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.గౌరి ప్రసాద్, రామారావు, కన్నారావు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపునకు కృషి చేయాలి : నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర - సీతంపేట : పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ సీతంపేట మండల నాయకులతో సీతంపేట పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు అందరు కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వాటర్ వెరిఫికేషన్,కొత్త ఓట్లు యాడింగ్, మరణాలు ఓట్లు తీసివేయడం, తప్పుడు ఓట్లు ధృవీకరించడం, ప్రతి ఒక్క బూత్ బిఎల్ఓ తో తెలుగుదేశం పార్టీ బిఎల్ఎ కలిసి పని చేయాలని జయకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి బిడ్డిక చంద్రావు తెలుగుదేశం పార్టీ సీతంపేట మండల అధ్యక్షులు సవర తోట మొఖాలింగం, సీనియర్ పార్టీ నాయకులు నిమ్మక నాగేశ్వరావు సర్పంచ్ బిడ్డిక నిలయ్య మరియు సీతంపేట మండల క్లస్టర్, యూనిట్, 103 బూత్ బిఎల్ఓలు మండల ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జడ్పీ విరాళాల గ్రాంట్ నుంచి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - విజయనగరం : అనారోగ్యంతో బాధపడుతున్న గుర్ల మండలం ఎస్ ఎస్ ఆర్ పేట గ్రామానికి చెందిన నక్కల అప్పన్నకు 40 వేల రూపాయలు, విజయనగరం మండలం జొన్నవలస గ్రామానికి చెందిన అట్టాడ రవితేజ తండ్రి రాముకు 25 వేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం జిల్లా పరిషత్ విరాళాలు గ్రాంట్ కింద ఆర్థిక సహాయాన్ని సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఇంచార్జ్ సీఈవో రాజకుమార్, పలాస వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కె వి సూర్యనారాయణ రాజు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలోని పచ్చని చెట్లను నరికేసిన విద్యుత్ సిబ్బంది

ఏఈని వివరణ కోరాలని న్యాయమూర్తి ఆదేశం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలో గల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలోని పచ్చని చెట్లను విద్యుత్ శాఖ సిబ్బంది యిష్టారాజ్యంగా నరికి వేయడంపై న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. విషయాన్ని గౌరవ న్యాయమూర్తి సబ్బవరపు వాణి దృష్టికి బార్ అసోసియేషన్ కార్యదర్శి డబ్ల్యూ. ఎన్.శర్మ, కోశాధికారి బి.త్రిమూర్తులు, న్యాయవాదులు రావాడ సత్యన్నారాయణ, బొబ్బిలి రామకృష్ణ, శేఖర్, యమ్.అప్పారావు తదితరులు సోమవారం తీసుకు వెళ్ళారు. విద్యుత్ శాఖ సిబ్బంది చర్య పట్ల న్యాయమూర్తి విస్మయం చెందారు. విద్యుత్ తీగలకు అడ్డు తగిలిన కొమ్మలు తొలగించవచ్చు కాని చెట్లు నరికి వేయకూడదు కదా అని అన్నారు. చెట్లుగా పెరిగేందుకు ఎన్నేళ్ళు పడుతుందో అంటూ సిబ్బంది చర్యను ఖండిస్తూ విద్యుత్ శాఖాధికారి నుండి వివరణ తీసుకోమని కోర్టు సూపరింటెండెంట్ సంపత్ను ఆదేశించారు.

ఇంటింటి సర్వేను తనిఖీ చేసిన తహశీల్దార్

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతి నగరంలోని పొట్ట వారి వీధిలో సోమవారం ఓటర్ జాబితా పై జరుగుతున్న ఇంటింటి సర్వేను గజపతి నగరం తాసిల్దార్ మరడాన అరుణ్ కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి తప్పులు లేని ఓటర్ జాబితాను రూపొందించాలని సిబ్బందికి సూచించారు ఈ సందర్భంగా వారికి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప తాసిల్దార్ సతీష్ బిఎల్ఓ రాజేష్ పాల్గొన్నారు.

జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయాలి : టైక్వాండో క్రీడాకారులను అభినందించిన కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్రస్థాయి పోటీల్లో మెరిసిన టైక్వాండో క్రీడాకారులు.. ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలోనూ సత్తా చాటాలని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఇటీవల విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎనిమిది బంగారు పతకాలను సాధించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో ఈ నెల 26 నుంచి జరగనున్న 6వ జాతీయ స్థాయి కేడెట్ టైక్వాండో పోటీలకు పలువురు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులంతా సెట్విజ్ సీఈవో రాం గోపాల్, జిల్లా టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు డి.వి చారి (ప్రసాద్) ఆధ్వర్యంలో కోలగట్లను ఆయన నివాసం వద్ద సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. క్రీడాకారులను అభినందించిన ఆయన.. జాతీయ స్థాయి పోటీల్లో విజయ దుందుభి మోగించాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్య, వైద్యంతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను సైతం అనేక విధాలుగా సహకారం అందిస్తున్నానని తెలిపారు. ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు. అనంతరం జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు అసోసియేషన్ తరపున టీ షర్టులను అందజేశారు. కార్యక్రమంలో కోచ్ రవి కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యుత్ పోల్ ప్రమాద బారి నుండి ప్రజలను రక్షించండి

విశాలాంధ్ర - బొబ్బిలి : మున్సిపాలిటీలో ఐటిఐ కాలనీ స్కూల్ ఎదురుగా ఉన్న వీధిలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందని ఇటివల జరిగిన గడపగడపకి కార్యక్రమంలో అధికారులకు తెలియజేసిన నేటి వరకు సమస పరిష్కారం కాలేదని తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు గంగాధర్ కోరారు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నించారు.

సంక్షేమ పాలన వైసీపీతోనే సాధ్యం : డిప్యూటీ మేయర్ కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ఇటు విజయనగరం నియోజకవర్గంలో శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి హయాంలోనే సంక్షేమ పాలన సాధ్యమైందని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. సోమవారం నగరంలోని 24 వ డివిజన్ పరిధి 29వ సచివాలయం బూర్లిపేట పరిసర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమెతోపాటు, మరో డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, ఏఎంసీ చైర్ పర్సన్ నడిపేన శశి భార్గవి తదితరులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ... స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ.. విజయనగరం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా సాగుతోందన్నారు. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల స్పందన చూస్తే.. తమకు మరింత రెట్టింపు ఉత్సాహం కలుగుతోందని చెప్పారు. చిన్న చిన్న సమస్యలున్నా.. వెనువెంటనే తెలుసుకొని పరిష్కారం చూపడానికి ఈ కార్యక్రమం చక్కని వేదికగా ఉపయోగపడుతోందని వెల్లడించారు. స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ.. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పిల్లా రాధా భవాని, డివిజన్ నాయకులు పిల్లా క్రాంతి, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

75 లీటర్లు నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - పాచిపెంట : మండల కేంద్రమైన పాచిపెంట లో సోమవారం తెల్ల వారు ఝామున 3.00 గంటల సమయంలో పాచిపెంట గ్రామానికి చెందిన ఎడ్ల సన్యాసి అనే వ్యక్తి తన హోండా యాక్టివా వాహనంతో ఒడిశా నుంచి నాటుసారా తీసుకొని వస్తూ పోలీసులకు అందిన సమాచారం మేరకు పాచిపెంట ఎస్సై ఫ్రక్రుదిన్ సన్యాసి వద్ద నుంచి 1500 పాకెట్ల (సుమారు 75) ల నాటు సారా ను, హోండా యాక్టివా వాహనాన్ని సీజ్ చేసి ఎడ్ల సన్యాసిని అదుపు లోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు లో హాజరు పరచడం జరిగిందని తెలిపారు నాటు సారా విలువ సుమారు 15,000 రూపాయలు ఉంటుందని అన్నారు.

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమాన్ని శృంగవరపుకోట మండలం వినాయకపల్లి గ్రామంలో విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, గ్రామ పెద్ద గనివాడ సన్యాసినాయుడు, సర్పంచ్ గనివాడ తులసి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈసందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో "భవిష్యత్తుకు గ్యారంటీ" అనే నినాదంతో పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఒక్క అవకాశాన్ని సాకుగా చూపి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి నష్టం కలిగించే రీతిలో అప్పులు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టే సత్తా చంద్రబాబునాయుడుకే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ఎలాగైనా ఓడించాలని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తురన్నారు అని అన్నారు. చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన మినీ మేనిఫెస్టోతోనే వైసీపీపై ఆందోళన మొదలైందని వివరించారు. మినీ మేనిఫెస్టోలోని హామీలన్నీ ప్రజల్లోకి వెళ్లడంతో వైసీపీ నేతలు అయోమయంలో పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదారి రమేష్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, ఆదారి ఉమామహేశ్వరరావు (గోపాలపల్లి సర్పంచ్), కోరుకొండ శ్రీనివాస్ రావు (వసి మాజీ సర్పంచ్), మండా త్రినాధ్, మాదిబోయిన మంగరాజు, కిలపర్తి హరి, గౌరపల్లి ఈశ్వర్ రావు, వినాయకపల్లి గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొన్నారు.